క్లుప్తంగా

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

ఉచిత షుగర్ పరీక్షలు

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. షుగర్ పరీక్ష చేయించుకోవాలనుకునేవారు పడగడపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

బాడీ ఫ్రీజర్ వితరణ

పెద్దముడియం : మండలంలోని పాలూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏపీజీబీ ఏజీఎం శివ శంకర్‌రెడ్డి మండలానికి తన స్వంత ఖర్చులతో బాడీ ఫ్రీజర్ వితరణగా ఇచ్చారు. ఈ బాడీ ఫ్రీజర్‌ను మండలంలోని ఎవరైనా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

విద్యాసామగ్రి అందజేత



విద్యార్థులకు విద్యాసామగ్రిని అందిస్తున్న పుల్లారెడ్డి

ముద్దనూరు : మండల పరిధి ఓబుళాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత తెలుగు అధ్యాపకులు పుల్లారెడ్డి తన మనువడు బూచుపల్లె నీహాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. కోడిగాండ్లపల్లె మానసిక అనాథాశ్రమంలో అన్నదానం చేసి వారికి నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో కమలాపురం మార్కెట్ యార్డు

కమలాపురం : ప్రభుత్వం నిర్దేశించిన వసూళ్లను అధిగమించి కమలాపురం మార్కెట్ యార్డు అభివృద్ధి పథంలో దూసుకు పోతోంది. 2024 మార్చికి రూ.72లక్షలు వసూలు చేయాలని లక్ష్యం ఉంది. అయితే ఇప్పటికే రూ.72.98లక్షలు వసూలు చేసి జిల్లాలోనే టాప్‌లో నిలిచింది. ఇంకా రెండు నెలల వ్యవధి ఉండటంతో రూ.75లక్షల వరకు వసూలు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, మార్కెట్ యార్డు సెక్రటరీ వరప్రసాద్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తమ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏడాది కూడా నిర్దేశించిన లక్ష్యం వసూలు చేసి ప్రశంశా పత్రం మార్కెటింగ్ కమిషనర్ నుంచి అందుకున్నారు.

అనాథ వృద్ధుడిని ఆశ్రమానికి తరలింపు



వృద్ధుడిని ఆశ్రమానికి తరలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని కడప రోడ్డులోని బస్ షెల్టర్‌లో కొన్ని రోజులుగా అనాథగా ఉంటున్న వృద్ధుడిని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సమక్షంలో దీనబంధు ఆశ్రమానికి తరలించారు. ప్రొద్దుటూరు డిపోకు చెందిన కండక్టర్ సువర్ణకుమారి స్నేహిత అమ్మ తహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు సమాచారం ఇవ్వడంతో రాజు అక్కడికి వెళ్లి వృద్ధుడిని గమనించి విచారిస్తే అనాథ అని తెలియడంతో ఆశ్రమానికి తరలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, సేవా సమితి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత ఆరోగ్యానికి ఉపయోగకరం



పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

వేంపల్లె : పరిశుభ్రత మానవ వికాసానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని యోగివేమన విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం వేంపల్లె సమీపంలోని మదీనాపురంలోని ఎంపీయూపీ పాఠశాలలో రెండవ రోజు ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ఇళ్ల వద్ద, వీధులో ఉన్న చెత్తా చెదారాలను తొలగించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రహమతుల్లా ఖాన్, ప్రిన్సిపాల్ యోగాంజనేయులు, ఎంపీయూపీ పాఠశాల హెడ్మాస్టర్ కరీముల్లా, పీడీ తేజేంద్ర, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఎర్రగుంట్లలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి





పులివెందులలో జెండా వందనం చేస్తున్న ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : పట్టణంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న పాడా ఓఎస్డీ కార్యాలయంలో పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. పట్టణంలోని ఫుడ్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఆసోసియేట్ డీన్ ఎం.ఎ స్.బేగ్, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ వెంకటేశులు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డిలతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఈ రోజు రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ వెంకటేష్, ఎంవీఐ అధికారి ప్రసాద్, ఐసీడీఎస్ సీడీపీఓ, ఎస్ఈబీ సీఐ రవిచంద్రలు వారివారి కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి స్రవంతి జాతీయ జెండాను ఎగురవేశారు. నల్లపురెడ్డిపల్లె, కొత్తపల్లె, ఎర్రబల్లె, అచ్చివెళ్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.

వేములలో..

వేముల : మండల పరిషత్ కార్యాలయం, స్త్రీశక్తి భవన్, కస్తూర్బా విద్యాలయాల వద్ద వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ధనుంజయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం జాతీయ జెండాను ఎగురవేశారు. వేల్పులలోని ప్రాథమికోన్నత పాఠశాల వద్ద గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగాల ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డిలు జెండాను ఎగురవేశారు. నల్లచెరువుపల్లె, వేల్పుల సొసైటీ కార్యాలయాల వద్ద సొసైటీ అధ్యక్షులు పేరం గంగిరెడ్డి, మాధవరెడ్డిలు జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. యురేనియం ప్రాజెక్టు జీఎం ఎం.ఎస్. రావు జెండాను ఎగురవేశారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎస్.లక్ష్మీగాయత్రి, ఎంపీడీఓ దివిజ సంపతిలు జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. ఆయా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, సచివాలయ సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మెమెంటో అవార్డులను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలవద్ద తహసీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తి, అలాగే వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ ఝాన్సీరాణి, ఎంపీపీ అరుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతోపాటు సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో జెండా రెపరెపలాడింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

తొండూరులో..

తొండూరు : మండలంలో రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ బాలనరసింహులు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ లక్ష్మీనారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ విష్ణుప్రసాద్, వెలుగు కార్యాలయం వద్ద సీసీ వెంకటనారాయణలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రాజసింహానరేంద్ర, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ వినోద్ కుమార్‌లు జెండాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. నాగలగుట్టపల్లెలోని గ్రామీణ గ్రంథాలయం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగరు వేశారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం మేరకు ప్రజల కోసం, ప్రజలచేత, ప్రజలే ఎన్నుకోబడ్డ ప్రభుత్వం భారతదేశంలో కొనసాగుతోందన్నారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఎంఈఓ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో మెజిస్ట్రేట్ లావణ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి, మార్కెట్ యార్డులో చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని పాఠశాలల్లో, సచివాలయాల్లో, ఆర్‌బీకేల్లో హెల్త్ క్లినిక్‌లలో జాతీయ జెండాను ముఖ్య అతిధులు, ఆయా అధికారులు ఎగుర వేశారు.

వల్లూరులో..

వల్లూరు : స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, మండల వ్యవసాయ శాఖ, వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయాలలో తహసీల్దార్ శంకర్‌రావు, ఎంపీడీవో జయశ్రీ,, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటరమణ జండాను ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా వున్న పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక మండల ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉదయాన్నే జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సుజాతలు జాతీయ జెండాను ఎగరవేశారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ ఆవరణలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ పి.జగన్నాథ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సిబ్బందికి కార్మికులకు ప్రసంశ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ వారి కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. అర్బన్ సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐ కృష్ణంరాజునాయక్, కలమల్ల పోలీస్ స్టేషన్, ఎస్ఈబీ స్టేషన్ సీఐ లీలారాణీ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆర్టీపీపీలో సీఈ నాగరాజు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆయా సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే స్థానిక పీ వెంకటాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ రవీంద్రనాథ్‌రెడ్డి, తిప్పలూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ పుల్లారెడ్డిలు జాతీయ జెండాను ఎగుర వేశారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జి.శ్రీనివాసులు, జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి ఎస్.భార్గవి, మున్సిపాలిటీలో కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ రాజాబాబులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆర్టీసీ గ్యారేజిలో అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు ఆధ్వర్యతన వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలోని గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు జెండా ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



కమలాపురం కోర్టులో జెండాను ఎగుర వేస్తున్న మెజిస్ట్రేట్ లావణ్య



జమ్మలమడుగులో జాతీయ వందనం చేస్తున్న జడ్జి భార్గవి



వల్లూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద జండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో జయశ్రీ



చెన్నూరులో జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



వేములలో ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మండల ఇన్‌చార్జి, ఎంపీపీ



పులివెందులలో ఫుడ్‌అండ్ సైన్స్ కళాశాలలో జెండాను ఎగురవేస్తున్న అసోసియేట్ డీన్ బేగ్



పులివెందులలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ జెండా వద్ద జడ్జి స్రవంతి



వేంపల్లెలో ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, తదితరులు



సింహాద్రిపురంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



చక్రాయపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మాధవీ బాలకృష్ణ



పెండ్లిమర్రిలో గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు

అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, ప్రతి కుటుంభం లో మేలు జరిగివుంటేనే మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ఆయనను మండల ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు రవిరెడ్డి, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచులు సిద్దిగారి వెంకటసుబ్బయ్య, తుంగ చంద్రోశేఖర్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, సొంతం నారాయణరెడ్డి, నీలం శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ పిచ్చయ్య, టిఎన్ చంద్రరెడ్డి, శాస్త్రి, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మైనార్టీ నాయకులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జగనన్న కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలి

చక్రాయపేట : జగనన్నను మళ్లీ గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడాలని వైఎస్ఆర్‌సీపీ చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఇడుపులపాయలోని వైఎస్ఆర్ అతిథి గృహం వద్ద చక్రాయపేటకు చెందిన బూత్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. ఇంతవరకు కష్టపడటం ఒక ఎత్తు అయితే ఈ రెండు నెలల కాలం మరో ఎత్తు అన్నారు. మీ కష్టానికి తగిన గుర్తింపు ఉంటుందని కార్యకర్తలకు ఆయన భరోసా కల్పించారు. ప్రజా ప్రతినిధులు కూడా కార్యకర్తలను అందరిని కలుపుకుని పోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, సర్పంచ్ హర్షాద్, ఎంపీటీసీ శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుడు గౌసలాదం, ఉపసర్పంచ్ గంగిరెడ్డి, దళితనాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్ కొండారెడ్డి

రేపు ఉచిత మధుమేహ వైద్య శిబిరం

కమలాపురం : స్థానిక సీఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో కడపకు చెందిన డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ శిబిరంలో డయాబెటిస్ స్క్రీనింగ్, డయాబెటీస్ కంటి పరీక్ష, బీఎంఐ, డైట్ కౌన్సిలింగ్, బీపీ తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు అందులో పేర్కొన్నారు.

ఉత్తమ సేవలందించిన సిబ్బందికి అవార్డులు



ఉత్తమ సిబ్బందికి అవార్డును ప్రదానం చేస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి

పులివెందుల రూరల్ : పులివెందుల ప్రభుత్వాసుత్రిలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి శుక్రవారం అవార్డులను ప్రదానం చేశారు. ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ బిందు, రక్షనిధి స్టాఫ్ నర్సు అన్నమ్మ, చిన్ని, సెక్యూరిటీ సిబ్బంది యువ కుమార్, తరుణ్‌లకు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ విఘ్నేశ్వరరావు, డేవిడ్‌ల చేతులమీదుగా అవార్డులను అందజేశారు.



కడప పోలీస్ పెరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ విజయరామరాజుచే అవార్డును అందుకుంటున్న సింహాద్రిపురం సీఐ రోషన్, తదితరులు



ఈశ్వరయ్య, సీఐ, ఎర్రగుంట్ల



బాలమద్దిలేటి, సీఐ, పులివెందుల



శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐ, సీకే దిన్నె



ఎస్‌కే బాష, పీసీ, చెన్నూరు



చంద్రశేఖర్, ఎస్ఐ, తాళ్లప్రొద్దుటూరు



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నాగరాజుతో పురస్కారం అందుకుంటున్న వీఎన్‌పల్లె మండలం వైద్యాధికారి మహమ్మద్ హతా

ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం



అనిమెలలో సచివాలయ భవణాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : మండలంలోని అనిమెల, ఉరుటూరు గ్రామాల్లోని నిర్మించిన ప్రభుత్వ కార్యాలయ భవనాలను శుక్రవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిలు ప్రారంభించారు. అనిమెల, ఉరుటూరులలో సచివాలయాలు, రైతు భరోసా, ఆరోగ్య ఉపకేంద్రాలను వారు ప్రారంభించారు. అనంతరం సచివాలయ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు తమ సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కరించుకునేందుకు వీలుగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, అనిమెల సర్పంచు నరేష్‌రెడ్డి, ఎంపీటీసీ రాఘవయాదవ్, ఉరుటూరు సర్పంచు డోలు లక్ష్మీదేవి, ఎంపీటీసీ లక్ష్మిరామాంజనమ్మ, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయరెడ్డి, స్థానిక నాయకులు శంబురెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, గంగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

కమలాపురం : జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాగ పాలన సాగుతోందని, ఇదే పాలన తిరిగి కొనసాగాలంటే జగనన్నకే ఓటు వేసి, వేయించి తిరిగి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గంగాధర్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి ఆధ్వర్యంలో 16, 19వ కౌన్సిల్ వార్డుల్లో, ఎస్‌సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మస్తానయ్య, దేవదానం ఆధ్వర్యంలో 5వ కౌన్సిల్ వార్డులో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఏపీలో నడుస్తున్న రామరాజ్యం తిరిగి రావాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో తప్పని సరిగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌వీఎస్ఆర్, చంద్ర ఓబుల్‌రెడ్డి, గఫార్, హిదాయత్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, ఖాజా హుసేన్, జావీద్, మోనార్క్, దస్తగిరి, నాగేశ్వర్‌రెడ్డి, గౌస్ మోదీన్, జెట్టి నగేష్, జంగంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కమలాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

టీడీపీ నేతలు వాస్తవాలు మాట్లాడాలి

కమలాపురం : నీతి నిజాయతీ నిబద్ధతకు మారు పేరు సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి అని టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వైఎస్సార్ సీపీ నాయకులు మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మస్తానయ్య, జావీద్ హితవు పలికారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నరేన్ రామాంజులరెడ్డి నియోజకవర్గంలో రెండు ఓట్లు కలిగి ఉన్నాడని టీడీపీ నాయకు లు ఎల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి విమర్శించడం అర్థరహితం అన్నారు. టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, విజయేంద్రారెడ్డి, విశ్వనాథరెడ్డి, జంగంరెడ్డి, జిలాన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.